కుమారపురంలో భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - పాయకరావుపేట. మండలంలోని కుమా రపురం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా బాల వినాయక కమిటీ ఆధ్వ ర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్ర మం నిర్వహించారు. వినా యక చవితి సంద ర్భంగా ఏర్పాటు చేసిన మండవంలో నీలాపు బాలకృ ష్ణారెడ్డి వినాయక విగ్రహాన్ని అందజేశారు. అన్న సమారాధన కార్యక్రమానికి నీలా పు నర సింహారెడ్డి, గురుబిల్లు ధనుంజయ రెడ్డి, గుడ్ల సాం బశివారెడ్డి, గురుబిల్లి కొండారెడ్డి, గురు బిల్లి రమణారెడ్డి, నీలాపు ధనరెడ్డి, రావాడ గోవిందరెడ్డి, నీలాపు అప్పల రెడ్డి తదితరులు ఆర్థిక సహాయం అందజేశారు.

యస్ .రాయవరంలో

విశాలాంధ్ర -యస్ .రాయవరం :మండల కేంద్రమైన ఎస్ .రాయవ రంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు .స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గవర పేటలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో అన్న సమారాధన ఏర్పాటు చేయ డంతో అధిక సంఖ్యలో వచ్చి అన్నప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో కొణతాల శ్రీనివాసరావు,కందుల వెంకటేశ్వరరావు ,భీమరశెట్టి నాగ సూరిబాబు ,భీమరశెట్టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా వైసీపీ సీనియర్ నేత గండి రవికుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- సబ్బవరం : మండలంలోని పెందుర్తి నియోజక వర్గం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గండి రవికుమార్ జన్మ దిన వేడుకలు గండి రవికుమార్ యువ సైన్యం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినం సందర్భం గా గొట్టివాడ గ్రామంలో జనరేషన్ యువ అనాదశ్రమంలో విద్యా ర్థులకు కు అల్పాహారం మరియు బహుమతులను ప్రధానం చేశారు.కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెందుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు,రొట్టెలు, పండ్లు పంపి ణీ చేశారు. అలాగే సరిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ దుర్గాలమ్మ ఆలయము నందు ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. అలాగే పెందుర్తి లో ఉన్న రైల్వే స్టేషన్ దరి ఉన్న లోయోల అనాథ వృద్ధాశ్ర మంలో వృద్ధులకు మధ్యాహ్నం భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కర్రి బాబు, సర్పంచ్లు దెడ్డం ప్రసాదరావు, వడ్డాది అప్ప లరాజు, బలిరెడ్డి కనకరాజు, బోనునాయుడు, బం డారు శ్రీను, నేబర్తి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు గొర్లి కనకరాజు, గవర రాజు, వైస్సార్సీపీ నాయ కులు బుది రెడ్ల రామకృష్ణ, కోన సంజీవరావు , ధని మి ండ్డి శ్రీనివాసరావు, గొరపల్లి సాంబ , రామారావు, కుమార్, ప్రసాద్, సూరిబాబు ,మహాలక్ష్మి నాయుడు,

బాలాజీ, బోలెం రాజు, రామచంద్రరరావు , యడ్ల నాయుడు, సిరవరపు వాసు , గండి రవికుమర్ యు వ సైన్యం, సర్పంచులు, ఎంపీటీసీలు,అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో శ్రీలక్ష్మి గణపతి నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - చోడవరం : ఆగష్టు 29, రాష్ట్రంలోని విఘ్నేశ్వరుని దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం పిఎస్ పేట బ్రాహ్మణ వీధి లో 134 ఏళ్లకు పైగా కొలువుతీరిన శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో అత్యంత భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రులను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పుట్రేవు శ్యాం ప్రసాద్ తెలియజేశారు. నవరాత్రి ఉత్సవాల్లో మూడవ రోజైన శుక్రవారం ముత్తయిదువులచే శ్రీ లక్ష్మీ అమ్మవారికి శ్రీ సూక్త విధానంలో సహస్రనామ పూర్వక ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు ఆరవెల్లి శేష సూర్య గోపాలచార్యులు, గోవిందా చార్యులు, నరసింహాచార్యులు తెలియజేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నియమిత భక్తులతో సామూహిక శ్రీ లక్ష్మీ గణపతి హెూమం నిర్వహించారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులు, గణేష్ దీక్షాపరులుచే శ్రీ లక్ష్మీ గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, ఉపనిషత్తు పారాయణం నిర్వహిస్తున్నట్లు అర్చకులు, ఉత్సవ కమిటీ తెలియజేశారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చు స్వామిగా, కార్యసిద్ధి గణపతిగా చరిత్ర ప్రసిద్ధి చెంది, భక్త సులబుడగు శ్రీ లక్ష్మీ గణపతిని నవరాత్రి ఉత్సవాలు లో దర్శించుకోవడం ఓ విశేషం. చోడవరం చుట్టుపక్కల గ్రామాల నుండే కాక విశాఖపట్నం, హైదరాబాదు, బెంగుళూరు తదితర ప్రధాన నగరాల నుండి కూడా భక్తులు పీఎస్ పేట శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానానికి ఈ నవరాత్రులలో తరలి వస్తూ.... స్వామిని తప్పనిసరిగా దర్శించుకోవడం, ఆలయంలో జరిగే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వారి నమ్మకం, ఓ విశేషం. గణపతి నవరాత్రులలో ప్రతిరోజు దీక్షాపరులైన భక్తులకు నిత్య అన్నదానం నిర్వహిస్తూ ఉండడం ఇక్కడ మరో ప్రధాన విశేషం. ఈ కార్యక్రమంలో భారీగా మహిళలు, ముత్తయిదువులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ సహాయంతో నిఘా

విశాలాంధ్ర - నర్సీపట్నం రూరల్ : బహిరంగంగా మ ద్యం, గంజాయి తాగడం, పేకాట, ఈవ్‌టీజింగ్, చైన్ స్నాచింగ్ వంటి నేరాలపై జిల్లా పోలీసు యంత్రాంగం ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాల సహాయంతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ , ఎస్ఐ రాజారావు పేర్కొన్నారు. నర్సీపట్నం రూరల్ సర్కిల్ పరిధిలోని నెల్లిమెట్ల, గబ్బాడ, రావణాపల్లి, ఏటి గైయిరం పేట శివారు ప్రాంతాల్లో డ్రోన్ సహాయంతో పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈ డ్రోన్ సహాయంతో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకోవడం జరిగింది అన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జరిగే నిర్మానుష్య ప్రాంతాలలో , డౌనూరు చెక్ పోస్ట్, గంజాయి రవాణా చేసే ప్రత్యామ్నాయ మార్గాల్లో డ్రోన్ సహాయంతో తనిఖీలు పరిశీలించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బొత్సని కలిసిన వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటాన రాము

విశాలాంధ్ర- సబ్బవరం : ఏపీ శాసన మండలి ప్రతిపక్ష నేత,మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ను, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) లను శుక్రవారం వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటాన రాము మర్యాదపూర్వకంగా వారిని కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాలు ఇచ్చి సాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజవర్గం సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు, అంతకాపల్లి సర్పంచ్, వైసిపి నాయకులు సబ్బవరపు నారాయణమూర్తి, కొటాన సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

బిక్షాటన చేస్తూ ఆటో డ్రైవర్ల నిరసన

విశాలాంధ్ర- సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక ఆర్టీసీ కాం ప్లెక్స్ ఆవరణలో శుక్రవారం శ్రీ దుర్గమాంబ ఆటో యూనియన్ ఆటో స్టాండ్ డ్రైవర్లు ఆటోలకు బేరాలు లేక వినూత్న రీతిలో బిక్షాట న చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు పెనగంటి రామ సత్యనారాయణ, బోకం వెంకటరమణ, రేసుపూడి లక్ష్మణరావు,కంద కనకరాజు, గవర లక్ష్మణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకంలో భాగంగా స్త్రీశక్తి పథకం అమలుచేసి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయా ణం అమలు చేయటంతో ఆటోలకు బేరాలు లేక వెలవెలబోతున్నట్లు ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు వా హన మిత్ర పథకం కింద ఏడాదికి 20 వేల రూపాయలు అం దజేయాలని చేయాలని కోరారు.స్త్రీశక్తి పథకం వల్ల మహిళలకు ఉచి త ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రభుత్వం కల్పించడంతో మహిళలం దరూ ఆర్టీసీ బస్సులు లలో ప్రయాణం చేస్తున్నారని ఆటోలుకు బేరా లు లేవని తాము రోజు కూలికి కూడా నోచుకోవడంలేదని, తమ కుటుంబం జీవనోపాధి భారంగా మారిందని వాపోతున్నారు. మం డలంలో 15ఆటో స్టాండ్లలో 350ఆటోలు ఉన్నాయని, ప్రభు త్వం తక్షణమే స్పందించి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్రాడ శ్రీను,సబ్బవరపు శివ,కరణం ప్రసాద్, వెన్నెల వెంకి నాయుడు, వంకర నూకరాజు, దుంగ నూకరాజు, ఎన్. రాజు, లవల్లభాయి తదితరులు పాల్గొన్నారు.

అనధికార లే-అవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి

విశాలాంధ్ర-కె.కోటపాడు : గ్రామాల్లో వేసిన అనధికార లే -అవుట్లను క్రమబద్ధక`రించేలా చర్యలు చేపట్టాలని పంచా యతీ కార్యదర్శులు వీఆర్వోలకు వి.ఎం.ఆర్.డి.ఏ అధికారులు అవగాహన కలిగించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో విఎంఆర్డిఏ ప్లానింగ్ అధికారులు హాజరై మండలంలో ఎక్కడెక్కడ అనాధికార లేఅవుట్లు ఉన్నాయో వాటి స్థితిగతులపై చర్చిం చారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్లానింగ్ అధి కారులు వి సూర్యనారాయణ, బి శ్రీని వాసరావులు మాట్లాడుతూ లేఅవుట్‌లో ప్లాట్లు క్రమబద్ధీకరణ పథకం 2020ను పొడిగిస్తూ ప్రభుత్వం సవరణ ఉత్తర్వులు జారీ చేసింది అన్నారు. అనధికార లేఔట్లలో ఈ సంవత్సరం జూన్ 30లోపు ప్లాట్ రిజిస్ట్రేష న్ కలిగి ఉన్నవారు ఆన్లైన్ పోర్టల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. క్రమబద్ధీకరణ వల్ల భవన అనుమతులు విద్యుత్ నీటి సర ఫరా ఇతర ప్రభుత్వ సౌకర్యాలు లభిస్తాయి అ న్నారు. అలాగే చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్లు బ్యాంకు రుణాలు పొందవచ్చు అన్నారు. ప్లా ట్ యజమానులకు పూర్తి అవగాహన కలిగించాలని కార్యదర్శులను వీఆర్వోలను ప్లానింగ్ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ప్లానింగ్ అధికారి ఏ సునీత వి.ఎం.ఆర్.డి.ఎ సర్వేయర్ ఏ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

చోడవరంలో పంచాయితీ కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర - చోడవరం : అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ పై వి. ఎం.ఆర్.డి.ఏ (విశాఖపట్నం మెట్రో పాలిటన్ రీజియన్ డెవ ల ప్మెంట్ అథారిటీ) ఆ ధ్వర్యంలో స్థానిక ఎం. పీ.డీ.వోసమావేశ మందిరంలో శుక్రవారం పంచాయితీ కార్యదర్శు లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎల్. ఆర్. ఎస్ (లేఅవుట్ క్రమబద్ధీకరణ) పథకానికి కావలసిన అర్హతలు, ప్రయోజనాలు, నష్టాలు గురించి వి.ఎం. ఆర్.డి.ఏ. అధికారులు వివ రంగా తెలియజేశారు. గ్రామాల్లో అనధి కార లేఔట్లను క్రమబద్ధీక రిం చుకోవడానికి ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఏ అధికా రులు డి. శ్రీనివాసరావు, బి. సూర్య నారాయణ, ఏ సునీత, గిరిధర్, చీడికాడ డిప్యూటీ ఎంపీడీవో చంద్రశేఖర్, చోడవరం డిప్యూటీ ఎంపీడీవో అర్జున్‌రావు, రెండు మండలాల గ్రామ పంచాయతీ కార్య దర్శులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడుగా ఎంపికైన పంచాయతీ కార్యదర్శికి సత్కారం

విశాలాంధ్ర-యస్.రాయవరం :మండలంలో పెదగుమ్ములూరు గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎస్.సత్యనారాయణ ఇటీవల మెగా డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా ఎంపిక అవడంతో పిఆర్ టియు నాయకులు ఘనంగా సత్కరించారు .ప్రజల సేవలు చేస్తూ ఉపాధ్యాయుడుగా ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని పిఆర్ టియు నాయకులు అన్నారు .ఈ కార్యక్రమంలో పిఆర్ టియు నాయకులు సత్యనారాయణ ,శ్రీనివాసురావు ,ప్రకాష్,విఆర్వో నూకరాజు తదితరులు పాల్గొన్నారు .

విలేజ్ హెల్త్ క్లినిక్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

విశాలాంధ్ర-మునగపాక: మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న నాగులాపల్లి-2 గ్రా మంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం హైమావతి శుక్రవారం సందర్శించారు.ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు పరిశీలించారు.గ్రామంలో చేపడుతున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు.ప్రజలందరికీ ఫ్రైడే డ్రై డే గురించి,దోమల ద్వారా వ్యాపించే మలేరి యా, డెంగ్యూ నివారణ చర్యలు దోమలు పెరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కలగ జేయాలని వైద్య సిబ్బందికి తెలియజేశారు.గ్రామంలో అంగవైకల్యంతో బాధపడుతున్న ఒక చిన్నారిని పెన్షన్ వెరిఫికేషన్ కొరకు సందర్శించి పరిశీలించారు.తల్లితో మాట్లాడి ఆచిన్నారి అనారోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న అన్ని కార్యక్రమాలలో కూడా శత శాతం లక్ష్యాలను సాధించవలెనని వైద్య సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో డా. వినోద్ కుమార్ హెల్త్ సూ పర్వైజర్ ఎం.నాగేశ్వరరావు,వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వాహన మిత్ర అమలు చేయాకుంటే ఆందోళనలు ఉద్ధృతం చేస్తాం

రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల గోవింద్

విశాలాంధ్ర, అనకాపల్లి: ఆటోడ్రైవర్లకు వాహన మిత్ర వెంటనే అమలు చేయాకుంటే ఆందోళనలు ఉద్ధృతం చేస్తాం అని ఆంధ్రప్రదేశ్ డ్రైవర్స్ మరియు వర్కర్స్ ఫెడ రేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల గోవింద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం లో ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆటోడ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. డ్రైవర్లకు ప్రమాదకరంగా మారిన జీవో నెంబర్ 21, 31లను రద్దు చేయాలన్నారు. డ్రైవర్లకు పీఎఫ్, ఈఎస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఆటోలకు పార్కింగ్ స్థలాలు, పోలీస్, ఆర్డీవో అధికారులు చేప డుతున్న అక్రమ కేసులు తక్ష ణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది

గౌరవ అధ్యక్షులు కోన లక్ష్మణ, అధ్యక్షులుగా పెద్దిరెడ్డి నాగేశ్వర రావు, ఉపాధ్యక్షులు మార్కెండేయులు, అంజి కుమార్, ప్రధాన కార్యదర్శి కోరిబిల్లి జగదీష్, సహా య కార్యదర్శి సూరి శెట్టి బాపు నాయుడు, కాశోధికారి కుర్రం నాగరాజు, నాయ కులు అన్నం రమణ, పెంటకోట రాము, అప్పలరాజు,మోసురు చిన్న, మాణిక్యం, పాటు జిల్లాలో అన్ని నియోజకవర్గం ఆటో కార్మికులు ఎన్నికయ్యారు

సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే సుందరపు

విశాలాంధ్ర,అచ్యుతాపురం: విశాఖపట్నం పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును శుక్రవారం యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు

తెలుగు భాష సంస్కర్తల్లో అగ్రగణ్యులు గిడుగు రామమూర్తి పంతులు

గిడుగు రామమూర్తి జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

విశాలాంధ్ర అనకాపల్లి కలెక్టరేట్: తెలుగు భాష సంస్కర్తల్లో గిడుగు రామమూర్తి అగ్రగణ్యులు అని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి పురస్కరించుకొని శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుబాషకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మాతృబాషను మరువ కూడదన్నారు. తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు భాష తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసిన రామ్మూర్తి పంతులు గారు తెలుగుభాషా సంస్కర్తల్లో అగ్రగణ్యులుగా నిలిచారన్నారు. వాడుక భాష ఉద్యమానికి ఆద్యులు, బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, సూపరింటెండెంట్‌లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

కె. కోటపాడులో...

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలను ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ దినోత్సవాలను పురస్కరించు కొని విద్యార్థులకు పద్యాల పోటీ, వ్యాసరచన, వకృత్వ, క్విజ్ పోటీలను,వివిధ రకాల ఆటలు పోటీలను నిర్వహించారు.వందమంది కవుల చిత్రపటా లతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు ఎస్వీ పద్మావతి , తెలుగు ఉపాధ్యాయులు మండల మురళీకృష్ణ , ఏవి రమణమ్మ, కృష్ణవేణి ,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్ లక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో..

మండలంలోని పెదరామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీని వాసరావు ఆధ్వర్యంలో వ్యవహారిక భాషకు ప్రాణం పోసిన వ్యవహారిక భాషా పితామహుడు గొడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగుభాషా దినోత్సవం, భారత హాకీ మాంత్రికుడు క్రీడా ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి, ధ్యాన్ చంద్ చిత్ర పటాలకు పూల మాలల తో నివాళులు అర్పించారు. తెలుగు వ్యవహారిక భా షకు, భారతదేశ హాకీ క్రీడకు వారు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తెలుగు భాష గొప్ప తనాన్ని తెలియ పరుస్తూ పలు నృ త్యాలను, స్కిట్ లను ప్రదర్శించారు. విద్యార్థులకు పలు భాషా పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.శ్రీని వాసరావు, షేక్ రహమాన్, భావనారాయణ, గంగునా యు డు, నాగమణి పాల్గొన్నారు.

యస్ .రాయవరంలో...

మండలంలోని ధర్మవరం అగ్రహారం పెదగుమ్ములూరు, ఎస్ రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినో త్సవం ఘనంగా నిర్వహించారు గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈకార్యక్ర మంలో ప్రదానోపాధ్యా యు లు ఎం.ఎన్.ఎస్ .ప్రశాంతి, జాన్ తది తరులు పాల్గొన్నారు.

సబ్బవరంలో..

మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మాతృభాషా దినోత్సవంతో పాటు, జాతీయ క్రీడా దినోత్సవం కలిసి ఉమ్మడిగా ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతే దేశానికి, అతి ముఖ్యమని ప్రతి ఒక్కరూ శారీరకమైన ధృడత్వాన్ని కలిగి ఉం డాలని, మరియు మాతృభాషను ప్రేమిస్తూ, వ్యవహారిక భాషను అనర్గళంగా మాట్లాడాలని వి ద్యార్థులని కోరారు. తదనంతరం కళాశాల నుండి యూనివర్సిటీ మరియు ఉన్నత స్థాయి క్రీడా పోటీ లకు ఎంపికైనటువంటి క్రీడాకారులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాప కులు ఎం.రతన ప్రకాష్, ఎం.వి.రామకృష్ణ,ఎం. గోవింద్, వైటి రాజేష్, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ గణేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినో త్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తెలుగులో పిల్లలకు వ్యాసర చన, పద్య పఠనం పై పోటీలు నిర్వహిం చారు. అలాగే జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని పిల్ల లందరికీ టగ్ ఆఫ్ వార్, వాలీబాల్, ఆటలు నిర్వహిం చారు.అందులో గెలుపొందిన పిల్లలందరికీ పాఠశాల ప్రధానో పాధ్యాయులు తిరుపతిరావు చేతుల మీదుగా బహుమతి ప్రధా నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు లక్ష్మణరావు, రవీంద్ర బాబు ఇన్చార్జ్ ప్రధానో పాధ్యాయులు ఆర్ ప్రసాద్ ,తెలుగు భాష పండితులు కుమార్ ప్రకాష్, గోవింద్, గోదాదేవి మేడం, వ్యాయామ ఉపాధ్యా యులు అబ్దుల్ రహమాన్, రత్నాలమ్మ, పాఠశాల చైర్మన్ శంకర్ రావు, వైస్ చైర్మన్ జ్యోతిశ్రీ విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

గణపతిని దర్శించుకున్న మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర - చోడవరం :గణపతి నవరాత్రులు సందర్భంగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ శుక్రవారం చోడవరం స్వయం భూ విఘ్నేశ్వరుని, సి.డి.ఎం.కమ్యూనిటీ టీం ఆధ్వర్యంలో నెలకొల్పిన 63 అడుగుల ఆది గణపతిని, పి. ఎస్.పేట బ్రా హ్మణ వీధిలో నెలకొన్న శ్రీ లక్ష్మీ గణపతిని దర్శించుకున్నారు. తదుపరి పీ.ఎస్. పేట శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం చైర్మన్ పుణ్రేవు శ్యాం ప్రసాద్ మాజీ మంత్రి అమర్నాథ్‌కు దుస్సాలువా కప్పి, స్వామి వా రి చిత్రపటాన్ని అందజేసి, వేద పండితులచే ఆశీర్వాదం అం ద జేశారు. స్వయం భు విఘ్నేశ్వరునికి, శ్రీలక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు జరిపిన మాజీమంత్రి అమర్నాథ్‌కు అర్చకులు తీర్థ ప్రసా దాలు, స్వా మి వారి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారిశెట్టి విజయ శ్రీకాంత్, ఎంపీపీ గాడి కాసులమ్మ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏడువాక సత్యారావు , మాజీ జెడ్పిటిసి బి. సూర్య నారాయణ, మండల అధ్యక్షుడు డివిఆర్, గండి పల్లి సత్యారావు, నాగులపల్లి చందురాంబాబు, దన్నిన వెంకట రావు, ఎంపీటీసీ శ్యామ్, లింగబాబు , పల్లా నర్సిం గరావు, సిమ్మి నాయుడు, దేవరపల్లి సత్య తదితర మండల నాయకులు చోడవరం పట్టణ నాయకులు చోడవరం వైఎస్ఆర్సిపి పట్ట ణ అధ్య క్షుడు దేవరపల్లి వీర వెంకట సత్యనారా యణ (సత్య), అనకాపల్లి జిల్లా యూత్ ప్రెసి డెంట్ బుల్లెట్ వెంకటేష్ , పట్టణ యూత్ ప్రెసిడెంట్ గూ నూరు రాజు, గూనూరు రామకృష్ణ , గూనూరు ధనలక్ష్మి, అరుణ , బొగ్గు శ్యామ లమ్మ , బొగ్గు చందు, అల్లాడ భవాని, బైన ఈశ్వర రావు గారు, పి ఎస్ పేట సిహెచ్ బాబురావు, కోటి, పి ఎస్ పేట ముఖ్య నాయ కులు, అత్తిలి జగన్, నవత గోవింద్, మూ ర్తి, నరసిం హమూర్తి పంతు లు, నరసింహమూర్తి , సింగంపల్లి రాం బాబు , వేంపల్లి ఆనంద్, హారిక రామకృష్ణ , బొడ్డు శ్రీరామూర్తి , వేచలపు ప్రకాష్ , ఉప్పల బాబు , ఓరుగంటి నెహ్రూ , మండల యు వ జన నాయ కుడు పల్లా ధనాజీ , మరియు మండల ,పట్టణ ముఖ్య నాయ కులు, అభిమానులు పాల్గొన్నారు.

డా.చింతకిందికు ప్రతిష్టాత్మక తెలుగు భాషా పురస్కారం

విశాలాంధ్ర - చోడవరం : ఆగస్టు 29, అనకాపల్లి జిల్లా చోడవరానికి చెందినసుప్రసిద్ధ కథ, నవలా రచయిత, నాటకకర్త, సినీ రచయిత డాక్టర్ చింతకింది శ్రీనివాసరావు సుప్రసిద్ధ ప్రతిష్టాత్మక గిడుగు రామమూర్తి తెలుగు భాషా పురస్కారాన్ని శుక్రవారం అందుకున్నారు. విశాఖ లోని వుడా చిల్డ్రన్స్ థియేటర్ లో రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవంలో ఆయన ఈ అవార్డును ఏపీ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చేతులు మీదుగా అందుకున్నారు. డాక్టర్ చింతకింది శ్రీనివాసరావు కళింగాంధ్ర తెలుగు మాండలికాన్ని తన కథలు, నవలల ద్వారా ఖండాంతరాలకు వ్యాప్తి చేశారు. ఆయన రచనలు సరళమైన భాషలో సాగుతూ, ... ఉత్త రాంధ్ర అక్షర సౌరభాలను వెదజల్లుతుంటాయి. దాలప్పతీర్థం, కప్పస్తంభం, కాన్పులదిబ్బ తదితర కథా సంపుటాలు ఆయన రచనా వైదుష్యానికి మచ్చుతునకలు. నంది పురస్కారం, ప్రభుత్వ ఉగాది పురస్కారం, చాసో, రావిశాస్త్రి పురస్కారాలు సహా ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఇప్పుడీ గిడుగు తెలుగు భాషా పురస్కారం ఆయన అక్షర వ్యవసాయానికి దక్కిన మరో గౌరవంగా భావించవచ్చు. ఆయనకు ఈ గౌరవం దక్కడం పట్ల తెలుగు సాహితీరంగ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పంటకాలువలో తప్పిపోయిన మహిళ మృతదేహం లభ్యం

విశాలాంధ్ర,యలమంచిలి యలమంచిలి మండలం తురంగలపాలెం గ్రామానికి చెందిన నడిగట్ల రాము వైఫ్/ఆఫ్ అప్పారావు, 50 సంవత్సరాల ఆమె ఈ నెల 28 తేదీ ఉదయం తన భర్తతో కలిసి పొలంలో పని చేయడానికి వెళ్లి, పని పూర్తయిన రాత్రి సుమారు 7 గంటల సమయం తర్వాత ఆమె భర్త పాలు పోయ డానికి పాల కేన్ తీసుకొని మొదట సైకిల్‌పై వెళ్ళిపోగా, ఇంటికి రావాల్సిన ఆమె రాకపోవడంతో ఆమె భర్త, కుటుంబ సభ్యులు ఆమె గురించి వెతికిన ఆ చూకీ దొరకలేదు. ఈ రోజు అనగా శుక్రవారం మధ్యా హ్నం సుమారు 12 గంటల సమయంలో తురంగల పాలెం గ్రామానికి చెందిన అప్పారావు రోడ్డు పక్క గా ఉన్న పంట కాలువలో ఆమె మృతదేహంగా మారి తేలి ఉండడం చూసిన కుటుంబ సభ్యుల కి సమాచారం అందించారు. ఆమె శరీరంపై ఎటు వంటి గాయాలు లేకపోవడంతో, చీకట్లో నడుచు కుంటూ వస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి పంట కాలువలో పడి ఊపిరి ఆడక చనిపోయి ఉండవచ్చు నని ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదుపై ఎలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు